నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
నల్గొండ యాదాద్రి సూర్యాపేట
శనివారం 09, ఆగస్టు 2025 పేజీలు - 8



## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతరావు



బీబీనగర్,మేజర్,న్యూస్ః ప్రజా ఆరోగ్యం దృష్ట్యా ప్రభుత్వం మండలకేంద్రంలో చేపట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని యాదాద్రిభువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆధికారులను ఆదేశించారు.శుక్రవారం ఆయన ప్రాథమిక ఆరోగ్య కేంద్ర నిర్మాణ పనులను ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి,తహసీల్దార్ శ్యామసుందర్ రెడ్డితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని స్థానిక ప్రజలకు వేగవంతమైన మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అధికారులు నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.అదేవిధంగా భారీగా కురుస్తున్న వర్షాల వలన పొంగిపోర్లుతున్న రుద్రవెల్లి మూసి నది వాగును పరిశీలించారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు.వారి వెంట సంబంధిత అధికారులు,సిబ్బంది,తదితరులు ఉన్నారు.

## అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న అంతర్ రాష్ట్ర నిందితులను అరెస్ట్

**7.4 కిలోల గంజాయి, ఒక కారు, 3 బైకులు, 10 సెల్ ఫోన్లు స్వాధీనం డీఎస్పీ రాజశేఖర్ రాజు**

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : అక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న నిందితులను అరెస్టు చేసినట్లు మిర్యాలగూడ డి.ఎస్.పి రాజశేఖర్ రాజు తెలిపారు. శుక్రవారం టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం ఉప్పలపహాడ్ గ్రామానికి చెందిన భూక్యా హనుమానాయక్, సింగాల కాటం రాజు నర్సరావుపేట జిల్లా, కారంపూడికి చెందిన మద్దూరి చంటిలు గంజాయి మాదక ద్రవ్యాలకు అలవాటు పడి, వారంతా ఒక గ్రూప్‌గా ఏర్పడి వారి జల్సాల కోసం బలిమెల, ఒడిశా రాష్ట్రానికి చెందిన ఆనంద్ గురు వద్ద నుండి గంజాయిని కొనుగోలు చేసి అధిక ధరకు అమ్ముతున్నారు. ఈ క్రమంలోనే, వీరికి గంజాయి అలవాటు ఉన్న మిర్యాలగూడ కు చెందిన కొందరు వ్యక్తులు పరిచయం కాగా, వారికి కూడా గంజాయి ని బలిమెల నుండి తీసుకొని వచ్చి అమ్ముతున్నారు. వారి నుండి మిర్యాలగూడ వారు గంజాయిని కొని అధిక ధరలకు ఇతరులకు అమ్ముతున్నారు. ఈనెల 7న భూక్యా హనుమానాయక్, సింగాల కాటం రాజు మద్దూరి చంటి పోతురాజులు రెండు గ్రూపులుగా విడిపోయి, మద్దూరి చంటి తన బైకు మీద అందాజ రెండు నుండి రెండున్నర కిలోలతో భూక్యా హనుమా నాయక్, సింగాల కాటంరాజులు కారులో అందాజ ఐదు నుండి ఐదున్నర కిలోల గంజాయితో మిర్యాలగూడ టౌన్‌కు వచ్చి వారి కస్టమర్లకు అందజేస్తున్నారన్న నమ్మకమైన సమాచారం మేరకు వారి కస్టమర్ల ను పట్టుబడి చేసి వారి వద్ద నుండి 7.4 కిలోల గంజాయి ని, ఒక కారు, మూడు మోటార్ సైకిళ్ళు, 10 సెల్ ఫోన్‌లను స్వాధీన పర్చుకోవడం కేసు నమోదు చేసినట్లు వారు తెలిపారు. యస్.పి ఆదేశాల



మేరకు డి.ఎస్.పి రాజశేఖర రాజు ఆధ్వర్యంలో కేసును చేదించిన మిర్యాలగూడ టూ టౌన్ సి.ఐ జే.సోమనర్సయ్య, రూరల్ ఎస్.ఐ లక్ష్మయ్య, టూ టౌన్ ఎస్.ఐ రాంబాబు, హెడ్ కానిస్టేబుల్ ఎస్. యాదగిరి రెడ్డి, కానిస్టేబుల్లు సూర, బాలకృష్ణ, అక్బర్ పాషా, లక్ష్మయ్య, రాజ శేఖర్,సమాద్, హెచ్.జి వెంకన్న, మహేశ్, సైదులు,నాగరాజు, రాములునాయక్, సైదా నాయక్‌లను మిర్యాలగూడ డి.ఎస్.పి అభినందించారు.

# భారీ వర్షంతో కోదాడకు తప్పిన ముప్పు

- అర్ధరాత్రి కురిసిన వర్షానికి వరదలై పొంగిన వీధులు, వాగులు, చెరువులు - భారీ వర్షంతో వచ్చిన వరదలకు పొంగిపొర్లుతున్న కోదాడ పెద్ద చెరువు
- పోలీసులు, మున్సిపల్ అధికారుల సమన్వయంతో తప్పిన ముప్పు
- గత సంవత్సరం కురిసిన వాన వరదల్లో ముగ్గురు వ్యక్తులు మృతి చెందిన విషయం తెలిసిందే
- గత సంవత్సరం వరదలప్పుడు తొలగించిన డివైడర్లతోనే ప్రస్తుతం తప్పిన వరద ముప్పు
- ముందస్తుగా వాగులు పూడిక తీయడంతో వరద ఇళ్లలోకి రాకుండా ముప్పు తప్పింది
- కోదాడ, అనంతగిరి రహదారిపై ప్రవహిస్తున్న వరద నీరు, వాహనాలకు అంతరాయం
- మళ్లీ వర్షం ముప్పు ఉండడంతో భయాందోళనలో ప్రజలు

వివరాలు 3లో



కోదాడ మండలం తొగర్రాయి వేణుగోపాల స్వామి దేవాలయంలోకి వచ్చిన వరద నీరు.



పెద్ద అలుగునుండి వాగులోకి ప్రవహిస్తున్న కోదాడ పెద్ద చెరువు నీరు



రెండవ అలుగు నుండి ప్రవహిస్తున్న వరద నీరు



ఖమ్మం రోడ్డులో వాగు నుండి ఉధృతంగా ప్రవహిస్తున్న వరదనీరు.

సూర్య
www.suryaa.com



# రక్షాబంధన్ వేడుకలు



నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః స్థానిక ప్రగతి విద్యాలయం విద్యార్థినులు అందరికి రక్షణ కల్పించే పోలీసులకు పోలీస్టేషన్ ఆవరణలో ఎస్ఐ రవీందర్‌నాయక్‌తో పాటు పలువురు పోలీస్టేషన్ రాఖీలు కట్టి రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రవీందర్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థినులకు ఏ చిన్న సమస్య వచ్చిన తమ దృష్టికి తీసుకవస్తే పూర్తిగా రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. ప్రగతి విద్యాలయం డైరక్టర్ కొప్పుల రంగారెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ వేడుకల్లో పాల్గొన్నందుకు పోలీస్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ వేడుక లు పాఠశాలలో నిర్వహి స్తూ విద్యార్థిని,విద్యార్థుల మధ్య సోదర భావాన్ని పెంపొందించుటకు కృషి చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.



**హుజూర్‌నగర్ రూరల్ :** స్థానిక ఫెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో శుక్రవారం రక్షాబంధన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఎస్వో డిసి ప్రకాష్ బాలికలతో బాలురకు రాఖీలు కట్టించి ప్రతి ఒక్కరు ప్రతి విద్యార్థిని పట్ల సోదర భావాన్ని కలిగి ఉండాలన్నారు. అనంతరం పాఠశాల హెచ్ఎం ఎమ్.పి మురుగన్ పిళ్లై మాట్లాడుతూ రాఖీ పండుగ వలన అన్నా చెల్లిలి అనుబంధం మరింత బలపడుతుందన్నారు. రాఖీ అంటే ఒక పండుగ కాదని తన అక్కా, చెల్లిలి పట్ల సోదరులకు ఉండే బాధ్యత, గౌరవం అని తెలియజేశారు. అన్నా చెల్లెలి అనుబంధాన్ని తెలియజేసే పాటలతో విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు అహుతులను అలరించాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సైదులు, హరీష్, నాగబాబు,రవికుమార్,చరణ్, ముంతాజ్, నిషా పాల్గొన్నారు.

**చిట్యాల :** రక్షాబంధన్ దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం



రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు విద్యార్థినీ, విద్యార్థులు ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. అలాగే శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని వరలక్ష్మి వ్రత పూజలను గావించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవహర్త పెద్ది నరేందర్, పాఠశాల సిబ్బంది ఆనంద్ కుమార్, పెద్ది పద్మ, షేక్ షమీమున్నీసా బేగం, ఎం.ధనలక్ష్మి, పి రమాదేవి, ఎన్.మాధవి, జుబేదా, ఆసియా, సంపూర్ణ, డి.స్వప్న, లింగస్వామి, పి స్వాతి, ఎస్.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ ః** పట్టణంలోనిత్రినిటీ పాఠశాలలో రక్ష బందన్ వేడుకలు విద్యార్థులచే



ఘనంగా నిర్వహించారు. ఒకరికోకరు కట్టుకొని సొదరబావం తెలిపారు. ఈ సందర్భంగా త్రినిటి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల మాట్లాడుతూ రాఖీ పౌర్ణమి తమ సోదరులకు రాఖీ కట్టి తన ప్రేమాభిమానాలు పంచే పండుగని అన్నారు. అమ్మ మొదటి అక్షరం నాన్నలో చివరి అక్షరం కలిపితే అన్న పదం ఏర్పడుతుందని తెలిపారు. అమ్మ నాన్న వలే తమ అక్క చేల్లేల్లకు రక్షణగా ఉంటాడని అన్నారు. రాఖీ పండుగా సోదరిమనులు సోదరునికి ఆత్మీయ బందంతో రాఖీ కడుతారని అన్నారు. ముందుగా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కేవిబి క్రిష్ణరావు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గోన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణంలో ని గ్రీన్ గ్రో పాఠశాలలో వరలక్ష్మి వ్రతం మరియు



రక్షాబంధన్ ఘన్నంగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థినిలు తమతోటి విద్యార్థులకు రాఖీలను కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పాఠశాల ఆవరణలో వరలక్ష్మి పూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ రక్షాబంధన్ పండుగలో అన్నాచెల్లెళ్ల గొప్ప బంధాన్ని పిల్లలకు తెలియజేశారు. అనంతరం శ్రావణమాసంలో వచ్చే శుక్లపక్షం ముందు వచ్చే శుక్రవారం రోజున వరలక్ష్మీ వ్రతం ఆచరించడం ద్వారా ప్రకృతిలో వచ్చే వాతావరణ మార్పులను తట్టుకొని ఆయు ఆరోగ్యాలు తో ఉంటామని, ధన, కనక,వస్తు లాభం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ప్రస్తుత కంప్యూటర్ యుగంలో సంస్కృతి సాంప్రదాయాలను మర్చిపోతున్న తరుణంలో విద్యార్థి దశలోనే మన సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలిపే ఉద్దేశంతో వరలక్ష్మి వ్రతాన్ని పాఠశాల ఆవరణలో నిర్వహించామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఏవో పోల గోవర్ధన్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు కార్యక్రమంలో తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

**నూతనకల్ :** మండల కేంద్రంలోని నాగార్జున ఉన్నత పాఠశాలలో రాఖీ పండుగ










వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ఒకరికి ఒకరు పండుగ శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు విద్యార్థినిలు విద్యార్థులకు రాఖీ కట్టి మిఠాయిలను పంచారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మారగాని వెంకట్ గౌడ్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను విద్యార్థులకు తెలియజేయడంతో పాటు వారికి సోదర భావాన్ని పెంపొందించే దిశగా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. రాఖీ పండుగ సోదర, సోదరీమణుల పండుగ అని, అన్నాచెల్లెళ్ల ప్రేమానురాగాలకు ప్రతీక ఈ రాఖీ పండుగ అని తెలిపారు. రాఖీ పండగ సోదర భావంతో కుల మత భేదాలు లేకుండా ప్రతి ఒక్కరూ జరుపుకునే పండుగ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మారగాని విజయలక్ష్మి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గుర్రం యాదగిరి గౌడ్,బిక్కి రామన్న,మొగుళ్ల వెంకటనారాయణ, మహమ్మద్ మతిన్, మొగుళ్ళ మధుసూదన్, రమేష్,వెంకట్, ప్రియాంక, రాజేశ్వరి, నవ్య, సునీత, యాస్మిన్, హేమలత, ప్రియాంక,పావని,స్వప్న,అనూష, శృతి,విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

**చండూర్ :** స్థానిక గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు శుక్రవారం నాడు



రాఖీ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు రాష్ట్ర ప్రజలకు రాఖీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పాఠశాల బాలికలు బాలురకు రాఖీలు కట్టి, స్వీట్లు తినిపించారు. ఈ సందర్భంగా గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ అనుబంధాలను పంచుకునే పండుగ రక్షాబంధన్ అని, అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్ల అన్యోన్యతకు చిహ్నం ఈ పండుగని అన్నారు. రాఖీనాడు సోదరీమణులు తమ సోదరులకు చేతికి రాఖీ కట్టి, ఆశీర్వాదం పొందుతారని, తన చెల్లి లేదా అక్కకు సోదరులు కట్నం లేదా మంచి గిఫ్ట్ ఇస్తుంటారన్నారు. రాఖీ పండుగ అంటే అన్నాచెల్లెళ్లకు, అక్క తమ్ముళ్లకు చాలా ఇష్టమైన పండుగ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**చండూరు :** మరియానికేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం నిర్వహించిన



రక్షాబంధన్ కార్యక్రమాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలియపరుస్తూ తెలంగాణ రాష్ట్రంలో అన్ని పండుగలలో అతి ముఖ్యమైన పండగ రక్షాబంధనని అన్నాచెల్లెళ్ల అనురాగానికి ప్రతీక అని ఒకే తల్లి కడుపులో జన్మ పొందిన ఇద్దరూ అన్నా చెల్లెలు రాఖి పండుగతో కుటుంబ సమేతంగా ఘనంగా నిర్వహిస్తూ తమ కుటుంబ సభ్యులైన అన్నయ్యకు ఎప్పుడెప్పుడు రాఖీ కట్టాలని ఎదురుచూసే అతి ప్రాముఖ్యమైన రాఖీ పండగ అని తెలిపారు. రక్షాబంధన్ అనంతరం స్వీట్లు మిఠాయిలు తినిపించుకుంటూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు అక్కాచెల్లెళ్లకు రాఖి సందర్భంగా తమకు తోచిన గిఫ్టులు నగదు రూపంలో అందించి వారి దీవెనలు పొందు తారని తెలిపారు. మర్యాని కేతన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో చిన్నారులకు రాఖీ పండుగ గొప్పతనాన్ని వివరిస్తూ వారిని ఆనందింప చేశారు. అనంతరం రక్షాబంధన్ పండుగ దేనికోసం చేస్తారనేది విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ పద్మలత, ప్రిన్సిపాల్ సిస్టర్ కల్పన, సిస్టర్ త్రిస, సిస్టర్ సింధు ప్రియా, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రేమానురాగాలకు ప్రతీక రాఖీ

## – మిర్యాలగూడ నియోజకవర్గ

## సోదరసోదరీమణులకు శుభాకాంక్షలు

## – మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక అని మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు నల్లమోతు భాస్కర్ రావు పేర్కొన్నారు. నియోజకవర్గ సోదరసోదరీమణులకు రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆయన శుభాకాంక్షలు తెలిపారు. దేశవ్యాప్తంగా జరుపుకునే రక్షాబంధన్ పండుగ సహోదర త్వానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. జీవితాంతం తమకు అండగా ఉండాలని ఆడబిడ్డలు తమ అన్నాదమ్ముల్లకు అనురాగంతో చేతికి రక్షా బంధనాన్ని కట్టడం గొప్ప సందర్భం అని భాస్కర్ రావు తెలిపారు. రక్షాబంధన్ సాంప్రదాయం భారతీయ జీవన ఔన్నత్యానికి నిదర్శనమని, ప్రజల్లో సహోదరత్వాన్ని మరింతగా పెంపొందిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ప్రేమనుబంధాలకు ప్రతీకగా నిలిచే రాఖీ పౌర్ణమి పండుగను నియోజకవర్గ ప్రజలంతా ఆనందోత్సాహల్లో జరుపుకోవాలని భాస్కర్ రావు కోరారు.

# అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపుల సీజ్

**- ఇందిరమ్మ ఇండ్ల పేరుతో అక్రమ ఇసుక దందా**

**- ఇసుక అక్రమ రవాణా చేసే**

**కఠిన చర్యలు తహసీల్దార్ అనిత**



రాజపేట, మేజర్‌న్యూస్ : అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను రాజపేట తహసీల్దార్ అనిత సీజ్ చేశారు. మండలంలోని రఘునాథపురం శివారు రామలింగేశ్వర స్వామిగుట్ట సమీపంలో గుర్తు తెలియని వ్యక్తులు అనుమతి లేకుండా అక్రమంగా సుమారు 25 ట్రాక్టర్ల రెండు ఇసుకను డంపులను నిల్వ చేశారు. ఇసుక డంపుల అక్రమ నిలువలపై సమాచారం అందుకున్న తహసీల్దార్ అనిత ఇసుక డంపుల నిల్వ చేసిన ప్రదేశానికి వెళ్లి పరిశీలించారు. చేశారు. ఎంఆర్ఐ రమేష్ పంచనామా చేసి నిల్వ ఉంచిన రెండు ఇసుక డంపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా తహసీల్దారు మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసిన నిల్వ ఉంచిన వాల్టా చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం ఇసుక అనుమతి కొరకు ఇంటి నిర్మాణం చేపట్టే లబ్ది దారులు మాత్రమే వచ్చి అనుమతి తీసుకోవాలని, ట్రాక్టర్ యజమానులు మరియు దళారులను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించేది లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ఐ నరసింహులు, హెడ్ కానిస్టేబుల్ యాదయ్య తదితరులున్నారు.

# పోచంపల్లి మండల కుమ్మరి శాలివాహన సంఘం నూతన కమిటీ ఎన్నిక



భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని కుమ్మరి శాలివాహన సంఘ భవనములో శుక్రవారం పోచంపల్లి మండల శాలివాహన నూతన మండల కమిటీని యాదాద్రి భువనగిరి జిల్లా కన్వీనర్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులు వంగూరి రాజు, గౌరవ అధ్యక్షులు శనిగారం ఇస్తారి, వంగూరి పెంటయ్య, ఉపాధ్యక్షులు గుండాల లింగ స్వామి, మరిపాల రమేష్, ప్రధాన కార్యదర్శి సిలువేరు బాల నరసింహ, సహాయ కార్యదర్శి చిలుకూరి వెంకటేశం, కొల్లూరి భాస్కర్, కోశాధికారి కామిశెట్టి రాజు, సభ్యులుగా వంగూరి బాలయ్య, గంగాధరి సత్తయ్య, మరిపాల సోమయ్య, నడికుడి వీరయ్య, బండారి రాములు, తీగుళ్ల బాలరాజు, శనిగారం రమేష్‌లను ఎన్నుకున్నారు. ఈ సమావేశము కుమ్మరి శాలివాహన టౌన్ అధ్యక్షుడు వంగూరి పెంటయ్య సభాధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుమ్మరి సంఘం ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర కుమ్మరి సంఘం రాజకీయ విభాగం అధ్యక్షులు రాచకొండ కిష్టయ్య, రాష్ట్ర కుమ్మరి సంఘం ప్రచార కార్యదర్శి ఎగిరిశెట్టి వీరయ్య గారు, రాష్ట్ర కుమ్మరి సంఘం వృత్తిదారుల అధ్యక్షుడు గుండాల గోవర్ధన్ మరియు పోచంపల్లి మండల కుమ్మరి సంఘం నాయకులు, పట్టణ ఉపాధ్యక్షుడు వంగూరి బాలయ్య, కార్యదర్శి వంగూరి పాండు, చిలువేరు శేఖర్, వంగూరి క్రాంతి కుమార్, వంగూరి శివశంకర్, గుమ్మడెల్లి రమేష్, శనగారపు కృష్ణ, తాడూరి ఆంజనేయులు డిసిఎం, తాడూరు బలరాం, తాడూరి రాజ్ కుమార్, జీవిలేక్కపల్లి విటల్, యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు జీలికపల్లి వెంకటేష్, కొయ్యడ లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండుగ సాయన్న జయంతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : మల్లాపురం ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో స్వేచ్ఛ సమానత్వం సామాజిక న్యాయం కోసం మహిళల ఆత్మగౌరవం కోసం తిరుగుబాటు చేసిన ధైర్యశాలి బహుజన బిడ్డ ప్రజల గుండెల్లో తెలంగాణ రాబిన్ హుడ్ గా నిలిచిన ప్రజా వీరుడు పండుగ సాయన్న జయంతి సందర్భంగా మల్లాపురం గ్రామంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మందకృష్ణ, నిమ్మల నవీన్ బరిగే సంజీవులు, బావండ్ల వెంకటేష్, నిమ్మల లక్ష్మయ్య, పర్మ సిద్దులు, నక్క జహంగీర్, పల్లెపాటి రాజు, ఇండ్ల ప్రసాద్, ఉచ్చేంతల రమేష్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

**మిర్యాలగూడ టౌన్ :** భూస్వాములకు వ్యతిరేకంగా ఉద్యమించిన పోరాట



యోధుడు పండగ సాయన్న అని బిసి సంఘం నాయకులు కస్తూరి ప్రభాకర్, కోలా సైదులు, పెద్ది శ్రీనివాస్ గౌడ్‌లు అన్నారు. శుక్రవారం బీసీ జేఏసీ కో కన్వీనర్లు దాసరాజు జయరాజు, చేగొండి మురళీ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక బీసీ సంఘం కార్యాలయంలో జరిగిన పండగ సాయన్న జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. అట్టడుగు వర్గాల ప్రజల హక్కుల కోసం పోరాడి హత్యకు గురయిన సాయన్న ఆశయ సాధన కోసం బీసీ సంఘం నాయకులు కృషి చేయాలని పిలుపుచ్చారు.పండగ సాయన్న చరిత్రను నేటి యువతకు తెలియపర్చాలని సూచించారు.సాగు చేసే వాడిదే భూమి కావాలని ఉద్యమించి వీరమరణం పొందిన సాయన్న స్పూర్తితో యువత ముందుకు సాగాలని కోరారు.కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణా రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, బీసీ సంఘం నాయకులు, మహేష్ గౌడ్, బంటు రమేష్ ముదిరాజ్, జవాజీ సత్యనారాయణ, ఈశ్వరా చారీ, రాజశేఖర్, చిరంజీవి, ఎస్.యాదగిరి నారాయణ, లక్ష్మణ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ పరిధి తంగడపల్లి లో బీసీ జేఏసీ పోలిటికల్ చౌటుప్పల్ కన్వీనర్



గట్టు మొగలయ్య ఆధ్వర్యంలో పండగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ పండుగ సాయన్న జయంతిని ప్రభుత్వం అదికారికంగా నిర్వహించాలని అన్నారు. బిసీ పొలిటికల్ జేఏసి ద్వారా ముదిరాజుల హక్కులను సాధించుటలొ ప్రతిఒక్కరు భాగస్వాములు కావలని కొరారు. కార్యక్రమంలో బి.శ్రీశైలం, ఎ.వెంకటేష్, ఎన్ శివ,బి మధు, నాగరాజు, సాయి, గంగమ్మ, లలిత, కలమ్మ తదితరులు పాల్గోన్నారు.

# భారీ వర్షంతో కోదాడకు తప్పిన ముప్పు

కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణంలో గురువారం రాత్రి భారీ వర్షం కురిసింది. దీంతో వాగులు, వీధులు జలమయమై ఆ వరదంతా పెద్ద చెరువులోకి పోవడంతో కోదాడ పెద్ద చెరువు నిండుకుండలా నిండి మూడు అలుగుల నుండి కోదాడ, అనంతగిరి రహదారిపై వరద పాలేరుకు వెళ్లే వాగులోకి ప్రవహిస్తుంది. దీంతో రహదారిపై వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాత్రిపూట వెళ్ళావాహనదారులకు వరదలో ప్రమాదం జరగకుండా అనంతగిరి, కోదాడ పోలీసులు, మున్సిపల్ అధికారులు జాగ్రత్తలు చేపట్టారు. అదేవిధంగా చెరువు మూడు అలుగుల నుండి వెళ్లే వరద తోఖమ్మం రోడ్డు వద్ద వాగు ఉధృతంగా ప్రవహిస్తుంది. ఇదిలా ఉండగా భారీ వరదలతో గుడిబండ రోడ్డులో వరద తీవ్రత ఎక్కువ కావడంతో మున్సిపల్ అధికారులు జెసిబి తో డివైడర్ను తొలగించి వరద అవతలికి వెళ్లే విధంగా పనులు చేపట్టారు. కోదాడ బైపాస్ నుండి శ్రీమన్నారాయణ కాలనీ మీదుగా కోదాడ పెద్ద చెరువు వరకు ఉన్న వాగు లో ముందస్తుగా ఇటీవల పూడిక తీయడంతో ఇళ్లలోకి వరద రాకుండా ప్రమాదం తప్పింది. గత సంవత్సరం ముందస్తుగా వాగులు పూడిక తీయకపోవడంతో ఇదే రోజుల్లో వచ్చిన వాన వరదకు శ్రీమన్నారాయణ కాలనీ వాగు పరిహార ప్రాంతాల్లో ఉన్న ఇళ్లలోకి భారీగా వరదచేరి నష్టం జరిగింది. అదేవిధంగా భారీగా వచ్చిన వరద వాగులోకి నీళ్లు వెళ్ళలేకపోవడంతో ప్రధాన రహదారిపై నడుములోకి చేరడం వలన ఆ వరదలో రెండు కార్లు కొట్టుకెళ్లి ముగ్గురు వ్యక్తులు చనిపోయిన విషయం తెలిసిందే. ఆ సమయంలో హుజూర్నగర్ రోడ్ లో డివైడర్లను పగలగొట్టడం వలన కొంత ముప్పు తప్పిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కురిసిన వానతో వచ్చిన వరద కు ఆ డివైడర్లు పగలకొట్టి ఉండటం వల్లనే వరద ముప్పు తప్పింది. రెండు గంటల పాటు ఏకధాటిగా కురిసిన భారీ వర్షం మరో అరగంట పాటు అదేవిధంగా పడి ఉంటే ప్రమాదం వేరే విధంగా ఉండేదని ప్రజలు భయపడుతున్నారు. శుక్రవారం కూడా వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. షిరిడి సాయి నగర్,అశోక్ నగర్ లో వరద ఉప్పుతో ప్రజలుభయాందోళనకు గురయ్యారు. మున్సిపల్ కమిషనర్ ఆ ప్రాంతాల్లో పర్యటించి సహాయక చర్యలు చేపట్టారు. పైనుండి వస్తున్న భారీ వరదకు అయ్యప్ప స్వామి గుడి ప్రాంతంలో అనేక పొలాలు నీట మునిగాయి.

# అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలి



గరిడేపల్లి,మేజర్‌న్యూస్ః అర్హులైన వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్లు అందేలా చూడాలని బిఆర్ఎస్ నియోజకవర్గ రాపోలు నవీన్‌కుమార్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రం నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ వికలాంగుడు అయిన నరసింహారావుకు ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా ఎల్ఎన్‌లో ఉండాల్సిన వ్యక్తిని ఎల్ 3లో నమోదు చేసి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయకపోవడం చాలా బాధాకరమని కేవలం అధికారుల నిర్లక్ష్యం వలనే జరిగిందని ఆయన అన్నారు.వందశాతం వికలాంగుడు అయిన ఇల్లు రాకపోవడం పట్ల విచారం వ్యక్తం చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ సమీక్ష చేసి వికలాంగుడికి ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరుగ్యారెంటీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో బిఆర్ఎస్ నియోజకవర్గ యువజన విభాగం నాయకులు పెరుమాళ్ల సతీష్‌కుమార్, మండల బిఆర్ఎస్ అధికార ప్రతినిధి రాంసైదులు, షేక్ ఇంతియాజ్, పిట్టా నర్సయ్య, సారెడ్డి సుబ్బారెడ్డి, షేక్ నాగుల్‌మీరా పాల్గొన్నారు.

# ఘనంగా వరలక్ష్మీ వ్రత పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండల వ్యాప్తంగా వివిధ దేవాలయాలలో శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం వరలక్ష్మి వ్రత పూజలు భక్తులు ఘనంగా నిర్వహించారు. మాల్ వెంకటేశ్వరనగర్‌లోని సంతోషిమాత దేవాలయంలో అమ్మ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా రాజరాజేశ్వరి దేవిని ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారిని వేకవ జ్వాము నుంచే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాదిమంది మహిళలు పాల్గొన్నారు.

**చిట్యాల :** చిట్యాల పట్టణంలోని కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో శ్రావణ శు



క్రవారం పురస్కరించుకొని సామూహిక వరలక్ష్మీ వ్రతములు అత్యంత వైభవంగా జరిగాయి. ఉదయం నుండే అమ్మవారి దర్శనానికి భక్తులు తరలివచ్చారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం సుప్రభాతం, అమ్మవారికి పంచామృత అభిషేకము, అలంకరణ, నైవేద్యము, దర్శనము, అర్చనలు, గణపతి పూజ, స్వస్తివాచనము, మంటపారాధన, మంత్రపుష్పము, మంగళహారతి కార్యక్రమాలు అర్చకులు దౌలతాబాద్ వాసుదేవ శర్మ ఆచార్యత్వంలో వైభవంగా జరిగాయి. మహిళలు పెద్ద ఎత్తున విచ్చేసి సామూహిక వరలక్ష్మి వ్రతంలో పాల్గొన్నారు. ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరెక్టర్లు గంజి వెంకటేశం, బుద్ధ విమల కృష్ణమూర్తి, వరకాంతం నరసింహారెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్టా సాయిలు, వనమా నిఖిల్ కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సీఐ నాగరాజు దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. పుర ప్రముఖులు, వివిధ రాజకీయ పక్షాలకు చెందిన నాయకులు, భక్తులు. పందిరి రమేష్, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి, ఎద్దులపురి కృష్ణ, వల్లాల చంద్రయ్య, తేరటుపల్లి హనుమంతు, వేలుపల్లి వెంకటేశ్వర్లు, జిట్టా నగేష్, వాస విద్యాసాగర్, అవిసెట్టి శంకరయ్య, జిట్టా స్వామి, లక్ష్మీ నరసింహ రెడ్డి, గ్యార మార య్య, బూర్గు కృష్ణయ్య, వాస రామ్మోహన్, పుల్లెంల కోటయ్య, కూరెళ్ళ శ్రీనివాస్, బూర్గు దశరథ, పంతంగి వెంకన్న, మూడ వెంకటాద్రి, బొబ్బల పాండు రెడ్డి, ఉయ్యాల మల్లేష్, రేగొండి వేణుమాధవ్, దామనూరి సైదులు, ఏళ్ల వెంకన్న, ప్రవీణ్, జిట్ట చంద్రకాంత్, తడక కృష్ణ, మహిళా భక్తులు కుమ్మర దేవి, నర్మద, నాగలక్ష్మి, జయశ్రీ, చంద్రకళ, మంజుల, కృష్ణవేణి, కవిత, సుజాత, స్వప్న, సునీత, లలిత, సహ అర్చకులు గోవిందు శర్మ, దుర్గేష్, మిశ్రా, సూరజ్‌లు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణ కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో శ్రావణమాస సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆలయ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఏర్పాటు చేశారు. శుక్రవారం ఆలయ ప్రాంగణంలో శ్రావణ శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలచే లలిత సహస్ర నామ స్తోత్ర పారాయణం, కుంకుమార్చన కార్యక్రమాలు చేపట్టారు. వరలక్ష్మి వ్రతం లక్ష్మిదేవి ఒక రూపమైన వరలక్షిమని పూజించే పండుగని సంపద శ్రేయస్సు కుటుంబ ఆనందాన్ని ప్రసాదిస్తుందని నమ్మకంతో మహిళలు ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. అష్ట లక్ష్మిల్లో వర లక్ష్మి దేవికి ప్రత్యేకత స్థానం ఉందని తెలిపారు. మిగిలిన లక్ష్మి పూజల కంటే వరలక్ష్మి పూజ శ్రేష్టమని శాస్త్ర వచనం, శ్రీహరికి ఇష్టమైన విష్ణువు జన్మ నక్షత్రమైన శ్రవణం పేరిట వచ్చే శ్రావణ మాసంలో ఈ వ్రతం చేస్తే విశేష ఫలితాలు లబిస్తాయని తెలిపారు.



సర్వమంగళ సంప్రాప్తి , సకల భిష్టాల, నిత్య సుమంగళి గా వర్ధిల్లాలని పుణ్య స్త్రీలు ఈ వ్రతం చేస్తారన్నారు. కార్యక్రమంలో ధర్మ కర్తలు కామిశెట్టి చంద్రశేఖర్: గుర్రం వెంకటేష్,వర్కల రవి-వెన్నెల, తూర్పటి నర్సింహ, త్రినిటీ చైర్మన్, ప్రిన్సిపల్ క్రిష్ణరావు, ఉజ్జిని మంజుల, జీ విమల-వెంకటేశం, కుసుమ మహిళ భక్తులు పాల్గొన్నారు.

**చౌటుప్పల్ :** పట్టణంలోనిమార్కండేయనగర్ శివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో వరలక్ష్మి వ్రత వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మహిళలచే సామూహిక వరలక్ష్మి వ్రతాలు కుంకుమార్చన కార్యక్రమాన్ని చేపట్టారు. పాల్గోన్న మహిళలకు వాయన ప్రధానం దేవస్థాన కమిటిచే ఆందజేశారు. అనంతరం భక్తులకు వడ్డె పల్లి శ్రీశైలం-కవిత దంపతులచే ప్రసాద వికరణ చేశారు. కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు గోశిక నర్సింహ- వెంకట లక్ష్మి , ప్రదాన కార్యదర్శి గోశిక భావనఋషి-దివ్య,గంజి వెంకటేశం, వనం హరిక్రిష్ణ, గోశిక పూర్ణ చందర్, రుద్ర యాదగిరి, పాపని రామక్రిష్ణ, నోముల శ్రీలత-రఘునాథ్, ధర్మకర్తలు గోశిక విఠలేశ్వర్, వనం ధనంజయ, బడుగు సావిత్రి మహిళ భక్తులు పాల్గోన్నారు.

# ఘనంగా కల్లూరి జన్మదిన వేడుకలు

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలో స్థానిక బస్టాండ్ ఆవరణలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు బిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలకు 6 క్వింటాళ్ళ బియ్యం అందజేశారు. ఈ సంధర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మనసున్న మంచి మనిషి ,ఆపదలో నేనున్నాని ఆదుకునే మనస్తత్వం, సేవా గుణం నాయకులు కల్లూరి రామచంద్రారెడ్డిదేన్నారు. నియోజవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన ఘనత కల్లూరికే దక్కుతుందన్నారు. అనునిత్యం నాయకులుగా ఎదుగుతూ ప్రజలకు మరింత చేరువయ్యి మరిన్ని జన్మదిన వేడుకలు జరుపుకోవాలని మండల నాయకులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పోలగౌని వెంకటేష్ గౌడ్, పీఏసియస్ ఛైర్మన్ గూదె బాల్‌నర్సింహ, మాజీ ఎంపిపి చిమ్ముల సుధీర్‌రెడ్డి, కుశంగల సత్యనారాయణ,మచ్చ శ్రీనివాస్,భోనంకూర మల్లేష్, కట్ట శ్రీకాంత్‌గౌడ్, జూపల్లి భరత్, మేడబోయిన గణేష్,పూడూరి నవీన్,గుండ్లపల్లి వెంకటేష్, దంతపల్లి సత్తిరెడ్డి,నోముల రాంరెడ్డి,కుక్కదువ్వ కృష్ణ, రాగుల బలరాం,బండి రాజు,ఉప్పల పెంటరెడ్డి,ఉప్పల కృష్ణారెడ్డి,రాజు,శాంతాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అంగన్‌వాడి టీచర్లకు శిక్షణ

నేరేడుచర్ల, మేజర్‌న్యూస్ ః ఎన్‌డిడి ప్రోగ్రామ్‌లో భాగంగా శుక్రవారం అంగన్‌వాడి టీచర్లకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి నాగిని ఆల్బెండజోల్ మాత్రల పంపిణీపై అంగన్‌వాడి టీచర్లకు పలు సూచనలు అందచేశారు. నేరేడుచర్ల, పాలకవీడు మండలాలలో ఉన్న 1135 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలని ఆమె వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో సిహెచ్‌వో సల్వాది శ్రీనివాస్, సిడిపివో వెంకటలక్ష్మి, సూపర్‌వైజర్ రాజ్యలక్ష్మి, ధనమ్మ, దైద వెంకటేశ్వర్లు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం శుక్రవారం 68వ రోజుకు చేరుకుంది.మున్సిపాలి పరిధిలోని 5వ వార్డు నర్సయ్యగూడెంలో బీసీ కాలనీ నందు మున్సిపల్ ం కమిషనర్ యడవెల్లి అశోక్‌రెడ్డి ప్రజలకు తడిపొడ చెత్తపై అవగాహన కల్పిచడంతో పాటు ఇంట్లో కంపోస్టు ఎరువు తయారీ విధానం గురించి తెలియజేశారు.డెంగ్యూ, మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడే డ్రైడే పాటించాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కార్యాలయ,వార్డు అధికారులు, సిబ్బంది, మెప్మా ఆర్పీలు, ఎస్‌హెచ్‌జి సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకం పై వ్యాపారస్తులకు అవగాహన

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః వందరోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు ప్లాస్టిక్ వాడకంపై భోజన , టీఫీన్ సెంటర్‌లు నిర్వహిస్తున్న వ్యాపారస్తులకు శానిటరి ఇన్‌స్పెక్టర్ అశోక్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేడివేడి ఆహార పదార్ధాలు పార్సిల్స్ చేయడం, పేపర్ కప్పును ఉపయోగించి వేడివేడి టీ తాగడం వలన జరిగే అనర్ధాలను వివరించారు.ఇప్పటి నుండి తమ హటల్స్ నందు మోదుగాకులు,తామరాకులు,అరిటాకులు, బయోడిగ్రేడబుల్ కవర్లు మాత్రమే ఉపయోగించాలని నిబంధనలు అతిక్రమించిన వారిపై పురపాలక సంఘం చట్టం 2019 ప్రకారం చర్యలు తీసుకోబడతాయి అన్నారు. మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు 18వ వార్డు నందు సిఎస్ఐ చర్చి నుండి లింగగిరి మొయిన్ రోడ్డు వరకు గల పెద్ద మురికి కాల్వలను జేసీబీ సహాయంతో పూడిక తీయడం జరిగింది.వివిధ వార్డులలో ఇంటింటికి ఐదులు మొక్కలు వార్డు అధికారుల సమక్షంలో పంపిణీ చేసి మొక్కల పెంపకపు వివరాలను వార్డు అధికారులు రిజిష్టర్ నందు నమోదు చేయడం జరిగింది. కార్యక్రమంలో వివిధ వార్డుల మాజీ కౌన్సిలర్లు, పర్యావరణ ఇంజనీర్ రాజశేఖర్, శానిటరీ జవాన్లు, సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

# డిజే వాహనాల యజమానుల ముందస్తు బైండోవర్

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః జిల్లా ఎస్పీ కె.నరసింహ ఆదేశాల మేరకు సూర్యాపేట జిల్లాలో 35 పోలీస్ చట్టం అమలులో ఉన్నందున డిజే వాహనాల యజమానులను ముందస్తు బైండోవర్ చేసినట్లు సిఐ చరమందరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న గణేష్ ఉత్సవాలు, బోనాలు, మిలాద్ ఉన్ నబీ పండగులను దృష్టిలో ఉంచుకుని సర్కిల్ పోలీస్టేషన్ ల పరిధిలో గల మొత్తం 51 డిజే వాహనాలు కవలని, డిజే వాహనాల యజమానులలో 25 మందిని ముందస్తుగా బైండోవర్ చేసినట్లు తెలిపారు.మిగతా డిజే వాహన యజమానులను కూడా త్వరలో బైండోవర్ చేయడం జరుగుతుందన్నారు.డి.జే సీంగతం వలన వృద్ధులకు, గుండెపోటు ప్రమాదాలు జరుగుతాయని, గుండె జబ్బులు ఉన్న వారికి చాలా ప్రమాదకరమని, వినికిడి సామర్ధ్యం దెబ్బతింటుందన్నారు. డిజే ఉపయోగించడం వలన ధ్వని,శబ్ధ కాలుష్యం నిద్రలేమికి దారితీస్తుందన్నారు. చదవుకునే పిల్లలకు ఆటంకం కలుగుతుందన్నారు. డిజే ఉపయోగించడం వలన జరుగు నష్టాలను దృష్టిలో ఉంచుకుని డిజే వాహనాల యజమానులను ముందుస్తుగా బైండోవర్ చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉత్తర్వులు అతిక్రమించి, డిజే ఉపయోగించినచో అట్టి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని ఆయన తెలిపారు.

# అడ్డగూడూరు మండల సమగ్ర అభివృద్ధికై పోరాడుతాం

## సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి

అడ్డగూడూరు మేజర్ న్యూస్ ః యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండల కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) మండల కౌన్సిల్ ఆధ్వర్యంలో భారత కమ్యూనిస్టు పార్టీ నాలుగవ జిల్లా మహాసభలలో నూతన జిల్లా కార్యదర్శిగా ఎన్నికైన యానాల దామోదర్‌రెడ్డి సహాయ కార్యదర్శులుగా ఎన్నికైన బోలగాని సత్యనారాయణ చేడే చంద్రయ్యలకు సన్మాన కార్యక్రమం మండల కార్యదర్శి రేకల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. మండల కౌన్సిల్ వివిధ గ్రామ శాఖల కార్యదర్శుల ఆధ్వర్యంలో సన్మానం నిర్వహించడం జరిగింది. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి యానాల దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో అడ్డగూడూర్ చివరి మండలం కావడంతో అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. నియోజకవర్గ తుంగతుర్తి సూర్యాపేట జిల్లాలో ఉంది. ఈ ప్రాంతం నుండి గతంలో అనేకమంది ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ప్రాతినిధ్యం వహించిన అభివృద్ధి మాత్రం శూన్యం. గత ప్రభుత్వం ఇక్కడికి మాండలిక వ్యవస్థ తీసుకొచ్చిన అద్దె భవనాలలో ప్రభుత్వ కార్యాలయాలు నడుస్తున్నాయి. ఇక్కడి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలు లేక సరిపడా అధికారులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ ప్రభుత్వం ఇప్పటికైనా అడ్డగూడూరు మండలానికి సొంత కార్యాలయాలు ఏర్పాటు చేసి ప్రజల అవస్థలు తీర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై జిల్లా కలెక్టర్ ప్రజాప్రతినిధుల వద్దకు తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి మండల సమగ్ర అభివృద్ధికై సిపిఐ జిల్లా సమితి పోరాడుతుందని ఆయన తెలిపారు. ప్రధానంగా ఈ మండలానికి రావాల్సిన పునాది గాని కాలువను పూర్తి చేసి ధర్మారం వరకు నీటిని విడుదల చేయాలనే డిమాండ్‌తో పోరాటం నిర్వహిస్తామని ఈ కాలువ ఇక్కడికి వచ్చినట్లయితే రైతాంగానికి ఎంతో మేలు జరుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. సహాయ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ ఈ మధ్య కాలంలో బిసి రిజర్వేషన్లు అనేవి చాలా ప్రాముఖ్యతను చాటుతున్నాయని రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న బిసిలకు 42 శాతం రిజర్వేషన్లను తొక్కి పట్టాలని బిజెపి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని అన్నారు. మరొక సహాయ కార్యదర్శి చేడే చంద్రయ్య మాట్లాడుతూ అడ్డగూడూరు ప్రాంతంలో భూస్వాములు ఆగడాలని వ్యతిరేకిస్తూ తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట స్ఫూర్తితో 600 ఎకరాల పెద్ద రేగడి పేదలకు పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉందని ఆయన అన్నారు. మండలంలోని అన్ని గ్రామాలలో సిపిఐ ప్రజా సంఘాలు ఏర్పాటు చేసి పార్టీ శాఖలను బలోపేతం చేసుకోవాలని స్థానిక సంస్థల ఎన్నికలలో సిపిఐ పార్టీ అధిక స్థానాలను గెలుచుకోవాలని ఆయన అన్నారు. మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు పక్క భవనాలు నిర్మాణం చేసి ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు ఉప్పుల శాంతికుమార్, మండల కౌన్సిల్ సభ్యులు కందుకూరి వెంకన్న, బొనుగ సుదర్శన్‌రెడ్డి, బెల్లి శ్రీకాంత్, సోలిపురం నాగిరెడ్డి, చేడె సుందరయ్య, శీలం వెంకన్న, తీగల సైదులు, మార్త వీరయ్య, ఉప్పుల శివచారి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పరిస్థితి అమ్మబోతే అడవి కొనబోతే కొరివి అన్నచందంగా ఉన్నది

## రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు



దామరచర్ల, మేజర్‌న్యూస్ : దామరచర్ల మండలం బొత్తలపాలెం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం సమావేశం డి.శాంత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బంటు వెంకటేశ్వర్లు జిల్లా సహాయ కార్యదర్శి బిల్లా కనకయ్య వారు మాట్లాడుతూ ఆగస్టు 13వ తేదీన నల్లగొండలో క్విట్ ఇండియా దినోత్సవం పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నల్లగొండ జిల్లా ఆధ్వర్యంలో నిరసనలు ర్యాలీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మూడు రైతు వ్యతిరేక చట్టాలను తీసుకొని వచ్చి వాటిని పూర్తిస్థాయిలో రద్దు చేయకుండా తాత్కాలిక ఉపసహరించుకోవటం సరికాదన్నారు. రైతులకు భవిష్యత్తులో నష్టం జరిగే పరిస్థితి ఉందని నల్ల చట్టాలను పూర్తిస్థాయిలో రద్దు చేయాలని లేని పక్షంలో రైతుల్ని కలుపుకొని కేంద్ర ప్రభుత్వం మీద పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం పునరా ఆలోచన చేసి స్వామినాథన్ కమిషన్ సిఫారసును అమలు చేయాలని అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుందని కేంద్ర ప్రభుత్వం ఎన్ని మాయ మాటలు చెప్పినా కూడా రైతులకు ప్రయోజనం ఉండదని వారన్నారు. రైతుల పరిస్థితి కొనబోతే కొరివి అమ్మపోతే అడవి అన్న సందర్భంగా ఉన్నది తప్ప ఇవ్వాల ఎరువుల కోసం పడిగాపులు కాసి కొందామని చూసినా కూడా ఎరువులు అందుబాటులో లేకపోవడం చాలా విచారకరమైన వారన్నారు ఈ కేంద్ర ప్రభుత్వం రైతు ప్రయోజనాలు కోరినట్లయితే ఎరువులు విత్తనాలు రైతులకు సబ్సిడీ మీద అందించాలని వారన్నారు అప్పుడే రైతులకు న్యాయం జరుగుతుంది రైతుల దగ్గర ఉన్న వరి ధాన్యాన్ని 2200 2300 కు కొనుగోలు చేసి ఇవ్వాలా రైతుల దగ్గర నుండి ధాన్యం వెళ్ళిపోగానే 3000 3500 వరకు ధాన్యాన్ని అమ్ముతున్నారని వారన్నారు. పత్తి మిర్చి అపరాలు మీలాంటి అన్నిటి మీద రైతులు నిలవంచుకునేందుకు ఒక మండల కేంద్రంలో గిడ్డంగులు ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని వారన్నారు. ఈ సమస్యలన్నిటిమీద తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఆధ్వర్యంలో రైతుల్ని కలుపుకొని భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్నటువంటి రైతు వ్యతిరేక మీద పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దామరచర్ల సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పోలేపల్లి ఉదయ కుమార్ తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా సమితి సభ్యురాలు ధానావత్ శాంత గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి ధీరావత లింగ నాయక్ సిపిఐ పార్టీ మండల సమితి సభ్యులు జమ్మల కోటయ్య, పేరుపొంగు లక్ష్మయ్య, పేరుపొంగు సైదులు, పోలేపల్లి లక్ష్మయ్య, పున్నయ్య, ఇరిమియా దావీదు సైదమ్మ పాల్గొన్నారు.

# పచ్చగా ఉన్నాయని పంట పొలాలు అనుకుంటే పొరబడ్డట్లే

కోదాడ, మేజర్‌న్యూస్ : వెనుక సముద్రపు నీరు లా ఉండి ముందుగా కనిపిస్తున్న పచ్చదనాన్ని చూసి పచ్చని పొలాలు అనుకుంటే పొరబడ్డట్లే. కోదాడ పెద్ద చెరువులో అల్లుకుపోయిన గుర్రపు డెక్కలు అవి. పచ్చటి పొలాలు అనుకొని అడుగుపెడితే ప్రాణాలు హరి కావాల్సిందే. చెరువులోని గుర్రపుడెక్కులను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.



## బడుగు లక్ష్మయ్యకి

# జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వీరమల్ల అశోక్ గౌడ్




మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలుగుదేశం పార్టీ మునుగోడు నియోజకవర్గం ఇంచార్జి మరియు చౌటుప్పల్ మండల పార్టీ అధ్యక్షుడు బడుగు లక్ష్మయ్య జన్మదిన వేడుకలను శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మునుగోడు టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు వీరమల్ల అశోక్ గౌడ్ మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకే ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారిలో పోడపంగి సైదులు, బొడ్డుపల్లి సత్తయ్య, పందుల నరసింహాలు ఉన్నారు.

## శాంతినికేతన్ స్కూల్లో

# తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ



చింతపల్లి, మేజర్‌న్యూస్ : మాల్ వెంకటేశ్వర్‌నగర్ శాంతినికేతన్ హైస్కూల్లో తల్లిదండ్రులకు గురువులకు పాదపూజ కార్యక్రమం శుక్రవారం జరిగింది. ఆచార్య రమేష్ గురూజీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన అన్నారు. తల్లిదండ్రుల గొప్పదనాన్ని గురించి వివరించారు. ఈ సందర్భంగా శాంతినికేతన్ స్కూల్ ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ బోదాస్. శ్రీనివాస్ మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్నటువంటి పరిణామాల పట్ల పలువురు తల్లిదండ్రులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు. మా శాంతినికేతన్ స్కూల్లో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం తల్లిదండ్రులకు మాకు ఎంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు చేయడం వలన విద్యార్థులలో ఎంతో మార్పు వస్తుందని వారు అన్నారు. గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ రాష్ట్ర ఉపాధ్యక్షులు యానాల ప్రభాకర్ రెడ్డి, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు, జిల్లా నాయకులు, సెంటు మైకేల్ స్కూల్ శేఖర్ గౌడ్, జాంగిర్, గ్రామ పెద్దలు అంగరేకుల లక్ష్మమ్మ, గోపాల్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, పాఠశాల అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

# మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో డివిజన్ కంట్రోల్ రూమ్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : ఇండియన్ మెట్రోలాజికల్ డిపార్ట్మెంట్, హైదరాబాద్ నుండి జారీ చేసిన హెచ్చరికల మేరకు నల్లగొండ జిల్లాలో భారీ వర్షపాతం దృష్ట్యా నల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు జిల్లాలోని ప్రతి డివిజన్ పరిధిలో ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేయడం జరిగింది. మిర్యాలగూడ సబ్-కలెక్టర్ కార్యాలయము నందు కంట్రోల్ రూమ్ ను ప్రారంభించడం జరిగింది. డివిజన్ కంట్రోల్ రూమ్ నంబర్ 086892 95001, అత్యవసర సమయంలో కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సమాచారం అందించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

# బీహార్‌లో ప్రజాస్వామ్యాన్నీ ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం



చిట్యాల, మేజర్‌న్యూస్ : బీహార్ రాష్ట్రంలో లక్షల ఓట్లు తొలగించడాన్ని ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేయడమే అని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యలు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో శుక్రవారం నాడు సిపిఎం ఆధ్వర్యంలో నల్ల జెండాలు, బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగనున్న బీహార్ ఎన్నికల్లో తమకు అనుకూలంగా లేని ఓట్లను కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ పార్టీ,తమ అధికారాన్ని ఉపయోగించి లక్షల ఓట్లు తొలగించడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఎన్నికలను నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల కమిషన్ పై పలు అనుమానాలు ఉన్నాయని, ఆ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గా పనిచేసిన తేజస్వి యాదవ్ పేరు కూడా ఓట్ల లిస్ట్ లో లేకపోవడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, పట్టణ కార్యదర్శి బొబ్బిలి సుధాకర్ రెడ్డి, మండల పార్టీ నాయకులు ఐతరాజు నర్సింహా, మెట్టు నర్సింహా, ఐతరాజు యాదయ్య, గుడిసె లక్ష్మినారాయణ,జిట్ట స్వామి, అక్కెనపల్లి నాగయ్య, కోనేటి రాములు, చంద్రమౌళి, చిర్రబోయిన గట్టయ్య, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# హాలియా కస్తూరిబా గాంధీ పాఠశాల ఆకస్మిక తనిఖీ

## విద్యాశాఖ అధికారి బిక్షపతి



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం హాలియా పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను నల్గొండ జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి ఆకస్మికంగా మధ్యాహ్న భోజన సమయంలో సందర్శించినారు. విద్యార్థులకు నాణ్యమైన హైజెనిక్ ఆహార పదార్థాలను భోజనాన్ని సరఫరా చేయాలని స్పెషల్ ఆఫీసర్ హైమావతికి సూచించడం జరిగింది. అదేవిధంగా స్టోర్ రూమ్ కిచెన్ రూమ్ పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపినారు, పాఠశాల సిబ్బంది తోటి సమావేశమై విద్యార్థుల యొక్క ప్రగతిని సమీక్షిస్తూ గుణాత్మకమైన విద్యను అందిం చాలని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్పెషల్ ఆఫీసర్ హైమావతి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇల్లుకు నిధులు మంజూరు

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలోని చీకటిమామిడి గ్రామంలో ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారుడు బూడిద శ్రీనివాస్, నర్మద కుటుంబానికి 5లక్షలకుగాను మొదటి విడతగా 1 లక్ష రూపాయలు బ్యాంకు అకౌంటులో వేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, గృహనిర్మాణ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి , ప్రభుత్వ విప్, ఆలేరు నియోజవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు లబ్ధిదారునితోపాటు మండల కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూపల్లి శ్రీకాంత్‌తోపాటు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

సూర్య



# కొత్తపల్లి గ్రామంలో మిషన్ త్రిబుల్ ఆర్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రామ్ అవగాహన





హాలియా, మేజర్ న్యూస్ : నల్లగొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర ఐపీఎస్ ఆదేశాల మేరకు, మిషన్ త్రిబుల్ ఆర్ రోడ్ సేఫ్టీ ప్రోగ్రా మ్‌లో భాగంగా ఎస్ఐ సాయి ప్రశాం త్ ఆధ్వర్యంలో అను ముల మండలం లోని కొత్తపల్లి గ్రామం లో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరి గినది. ఈ కార్యక్రమంలో సు మారు 150 మంది గ్రామస్తులు పాల్గొ న్నారు. ఈ కార్యక్రమంలో కుమారి మం జుల, ఎంఎల్‌హెచ్‌పి, అందరికీ సిపిఆర్ పద్ధతిని ప్రదర్శించారు. అదేవిధంగా గ్రామ రహదారి భద్రతా కమిటీని ఏర్పాటు చేసి, ట్రాఫిక్ క్రమశిక్షణ, ప్రమాద నివారణపై సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిటిఆర్‌బి హెడ్ కానిస్టేబుల్ రాజు తన సిబ్బందితో పాటు, హాలియా పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ అబ్బగొని యాదయ్య, ఇతర సిబ్బంది, అలాగే పోలీస్ జారూతి కళాజాతర బృందం సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ప్రజలకు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగినది.

## మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు

# జడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు చేయూత

## - ప్రత్యేక అభినందనలు తెలిపిన

## పాఠశాల ప్రాథనోద్యాయులు సుంకరి బిక్షం గౌడ్

మునుగోడు, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ ఆధ్వర్యంలో జిల్లాలోనే అత్యధిక మంది విద్యార్థులతో ఈ విద్య సంవత్సరం అందరి మన్నలను పొందుతుంది.అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఆదర్శంగా నిలుస్తున్న ఈ పాఠశాలకు దాతలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి అడిగిన వెంటనే చేయూతను అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ పాఠశాలలో చదువుతున్న 206 మంది విద్యార్థుల సంఖ్యను చూసి మునుగోడు జడ్పిహెచ్ఎస్ 1996- 97 ఎస్ఎస్‌సి బ్యాచ్ పాఠశాల పూర్వ విద్యార్థులు ప్రముఖ వ్యాపార వేత్త పల్లెర్ల శ్రీకాంత్ ఆధ్వర్యములో ఆ బ్యాచ్ పూర్వ విద్యార్థులు అందరూ కలిసి తమ వంతు సహకారంగా సుమారు రూ.40,000లతో పాఠశాలలోని అన్ని గోడల మీద కలర్స్, విద్యకు సంబంధించిన, జాతీయ నాయకుల బొమ్మలు వేయించడానికి తమ సంసిద్ధత వెలిబుచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుంకరి బిక్షం గౌడ్ మునుగోడు జడ్.పి.హెచ్.ఎస్ పూర్వ విద్యార్థులు కొంగరి కృపానంద్, మిరియాల ప్రభాకర్, మారం లింగస్వామి,గంజి చంద్ర శేఖర్, చిలువేరు రవికుమార్, ఎరసాని రవి, ఓరుగంటి రాజు, పెరుమాళ్ళ పురుషోత్తం, కొండోజు విద్యాసాగర్, మిరియాల రవి, రెబల్లే శంకర్‌లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రేమ ఎప్పటికీ ఈ పాఠశాల ఉన్నంత వరకు ఉండాలని ,వారి సేవాగుణానికి మా తరుపున, మా విద్యార్థుల తరుపున, మా విద్యార్థుల తల్లి తండ్రుల తరుపున మరొక్క సారి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలపోతున్నామని ఒక ప్రకటనలో తెలిపారు. కలర్స్ మరియు బొమ్మలు వేసే పనిని 15 ఆగస్టు వరకు పూర్తి చేసి 1996- 97 10వ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులచే వాటిని ఆవిష్కరించాలని ఆకాంక్షించారు.

# ఎమ్మెల్యే చొరవతో షిరిడి సాయినగర్ వాగు సమస్య పరిష్కారం



కోదాడ, మేజర్‌న్యూస్ : పత్రికలలో వచ్చిన వాగు సమస్య కథనానికి ఎమ్మెల్యే ఉత్తం పద్మావతి రెడ్డి వెంటనే స్పందించి మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు ద్వారా సంబంధిత మున్సిపల్ అధికారులను పంపించి తమ్మర వాగులో ఉన్న గుర్రపు డెక్కలను శుక్రవారం తొలగించడం జరిగింది. మున్సిపల్ కమిషనర్ రమాదేవి వాగు పనులను సిబ్బందితో దగ్గరుండి చేయించారని తెలిపారు. అదేవిధంగా వార్డు ప్రజలు రాత్రి కురిసిన భారీ వర్షానికి పెద్ద వరద ముప్పు తప్పిందని వెంటనే స్పందించి వాగు సమస్యను పరిష్కరించినందుకు స్థానిక శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డికి ఎర్నేని వెంకటరత్నం బాబులకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఓట్ల తొలగింపు పై కేంద్రం చర్యలను వ్యతిరేకించాలి

## సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

## మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బీహార్ రాష్ట్రంలో ఓట్ల తొలగింపు పై ఎన్నికల సంఘం కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి కోరారు. కేంద్ర కమిటీ పిలుపుమేరకు సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం సిపిఎం కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికల సంఘాన్ని తమకు అనుకూలంగా మార్చుకొని అడ్డదారిన ఓట్ల తొలగింపు కార్యక్రమం చేపట్టారని విమర్శించారు. ఎన్డీఏ కూటమికి ఓట్లు వేయని ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల ఓట్లను ఓటర్ జాబితాలోని తొలగించి అక్రమాలకు పాల్పడుతుందని ఆరోపించారు. బీహార్ రాష్ట్రంలో 65 లక్షల ఓట్లను తొలగించడం సరైనది కాదన్నారు. పౌరసత్వం పేరిట ఓట్లను తొలగించుతూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. అధికారం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక అడ్డదారులు తొక్కుతుందని ప్రజలందరూ గ్రహించి కేంద్ర ప్రభుత్వ, ఎన్నికల సంఘం చర్యలను వ్యతిరేకించాలని కోరారు. ప్రజాస్వామ్యవాదులు ఇలాంటి చర్యలను ఉద్యమాల ద్వారా తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సీనియర్ నాయకులు నూకుల జగదీష్ చంద్ర, సత్యనారాయణరావు, గాదె పద్మ, సిపిఎం టూ టౌన్ కార్యదర్శి భావండ్ల పాండు, మండల కార్యదర్శి మూడవత్ రవి నాయక్, రెమీడాల పరుశురాములు, తిరుపతి రామ్మూర్తి, అరుణ, ఊర్మిళ, గోవర్ధనా, దేవయ్య, పిల్లుట్ల సైదులు, అప్పారావు, ఉన్నాం వెంకటేశ్వర్లు, వదూద్, ఆశీర్వాదం, రవి నాయక్, లక్ష్మీనారాయణ, వాడపల్లి రమేష్, పాపిరెడ్డి, రామారావు తదితరులు పాల్గొన్నారు.

# ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : ప్రముఖ పుణ్యక్షేత్రంలో యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్ అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వచ్చిన ఖజానా 13,21,512.

# గణేష్‌కు డాక్టరేట్





CONFIDENTIAL SECTION
EXAMINATION BRANCH

OSMANIA UNIVERSITY

PRESS NOTE

Ph.D.

Addl. Controller of Examinations

మోత్కూర్, మేజర్ న్యూస్ : మండ లంలో ని ముశిపట్ల గ్రామా నికి చెందిన బుషిపాక యాదగిరి, ఎల్లమ్మ కుమారుడు బుషిపాక గణేష్ ఉస్మానియా విశ్వవిద్యాలయం నుం చి వాణిజ్యశాస్త్రం విభాగంలో ప్రతిష్టాత్మక మైన డాక్టరేట్‌ను అందుకున్నారు. ప్రొఫెసర్ కృష్ణ చైతన్య పర్యవేక్షణలో తెలంగాణలో దళితుల యొక్క సామాజిక, ఆర్థిక జీవన విధానం, స్వయం ఉపాధి ద్వారా అభివృద్ధి చెందాలని దళితులకు దళిత బంధు పథకం ఎలా ఉపయోగపడింది (ఎవల్యూషన్ ఆఫ్ దళిత్ ఎంపవర్ మెంట్ ఇన్ తెలంగాణ ఎ స్పెషల్ ఫోకస్ ఆన్ దళిత బంధు స్కీం)అనే అంశం మీద పీహెచ్‌డి పూర్తి చేసిన బుషిపాక గణేశ్ కు ఉస్మానియా యూనివర్సిటీ డాక్టర్ రేట్ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన ముశిపట్ల గ్రామంలో నిరుపేద కుటుంబంలో జన్మించి తెలంగాణ ఉద్యమంలో స్వయంగా పాల్గొనడం జరిగిందని, సామాజిక ఉద్యమం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో కీలకంగా పని చేసి వర్గీకరణ సాధించే వరకు పని చేయడం జరిగిం దని, ప్రస్తుతం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నట్లు తెలిపారు. తన తల్లిదండ్రులకు జీవితాంతం రుణపడి ఉంటా నని, అదేవిధంగా పిహెచ్‌డి పూర్తి అయ్యే వరకు సహకారము అందించిన తన జీవిత భాగస్వామి బుషిపాక అనిత కు, అధ్యాపక బృందానికి, రిటైర్డ్ ప్రొఫెసర్లకు, మంద కృష్ణకు, తోటి స్కాలర్స్ మిత్రులకు, శ్రేయోభిలాషులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.